(లోన్ ఒప్పందానికి అనుబంధము)

**అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు**

ప్రియమైన ఆయ/అమ్మా,

విషయం: మీ లోన్ ప్రతిపాదన / మంజూరు నం...........................

మీ లోన్ దరఖాస్తుకు సంబంధించి, మేము ఈ క్రింది విధంగా మంజూరు చేసినట్లుగా నిర్ధారిస్తున్నాము:

**1. లోన్ వివరాలు:**

| **వివరాలు** | **కస్టమరుకు వర్తించే విధంగా వివరాలు** |
|---|---|
| కస్టమర్ పేరు | |
| లోన్ కు సహ-దరఖాస్తుదారులు | |
| శాఖ | |
| లోన్ యొక్క స్వభావం / రకం | హోమ్ లోన్ / తనఖా లోన్ |
| లోన్ ప్రొడక్ట్" పేరు | |
| లోన్ యొక్క ఉద్దేశ్యము | |
| వడ్డీ రేటు | .....% |
| వడ్డీ రకం | గృహ రుణం: హైబ్రిడ్ (3 సంవత్సరాల స్థిర వడ్డీ రేటు మరియు ఆ తరువాత తేలియాడే రేటు)<br>తనఖా లోన్: స్థిర వడ్డీ రేటు |
| కాలావధి | ............ నెలలు |
| వడ్డీ రేటులో మార్పులపై కమ్యూనికేషన్ యొక్క రూపాలు | SMS / ఇమెయిల్ / వాట్సాప్ / పోస్ట్ / కొరియర్ |
| వాయిదాల రకాలు | EMI (ఈక్వేటెడ్ మంత్లీ ఇన్స్టాల్మెంట్) |

**2. రుసుములు మరియు ఛార్జీల షెడ్యూలు (SOC):**

| **వివరాలు** | **ఛార్జీలు / రుసుములు** |
|---|---|
| దరఖాస్తు రుసుము (తిరిగి ఇవ్వబడనిది) | రు.3,500/- + GST |
| లోన్ ప్రాసెసింగ్ రుసుము (తిరిగి-ఇవ్వబడనిది) | గృహ రుణాలు:<br>ఎ) నేరుగా పొందడం: మంజూరైన రుణ మొత్తంపై 2.25% + GST<br>బి) నెస్ట్ ఛాంపియన్స్ ద్వారా పొందడం: మంజూరైన రుణ మొత్తంపై 3% + GST<br>తనఖా లోన్:<br>ఎ) నేరుగా పొందడం: మంజూరైన రుణ మొత్తంపై 2.50% + GST<br>బి) నెస్ట్ ఛాంపియన్స్ ద్వారా పొందడం: మంజూరైన రుణ మొత్తంపై 2.50% + GST |
| బీమా ప్రీమియం | బీమా కంపెనీచే చెల్లించబడిన వాస్తవ ప్రీమియం |
| ఆదాయ అంచనా రుసుము | వాస్తవ ఖర్చు, ఏదైనా ఉంటే |
| బ్యూరో ఛార్జీలు | రు.200/- + GST |
| డాక్యుమెంటేషన్ ఛార్జీలు | రు.1,500/- + GST |
| CERSAI ఛార్జీలు | రు.100/- + GST |
| చట్టపరమైన మూల్యాంకన రుసుము GSTతో సహా | రు.1,500/- + GST |
| MODTD / RM ఛార్జీలు | రిజిస్ట్రేషన్ సమయంలో కస్టమరుచే వాస్తవ ఖర్చు చెల్లించబడాలి |
| సాంకేతిక మూల్యాంకన రుసుము GSTతో సహా | రు.1,500/- + GST |
| స్టాంప్ డ్యూటీ | అసలు ఖర్చులు / ఖర్చులు |
| కార్పొరేట్ కస్టమర్ల కొరకు CA ధృవీకరణ రుసుము | అసలు ఖర్చులు / ఖర్చులు |

| వివరాలు | ఛార్జీలు / రుసుములు |
|---|---|
| ఏదైనా ఇతర రుసుము | ఉదంతం వారీ ప్రాతిపదికన కస్టమరుకు ముందస్తుగా తెలియజేయబడుతుంది |
| ఆలస్యపు చెల్లింపుల విషయంలో అపరాధపు ఛార్జీలు, ఏవైనా ఉంటే | ఏడాదికి 24% |
| నగదు చేపట్టు ఛార్జీలు | (రు.250/- + GST - కస్టమర్ కోసం మాఫీ చేయబడినది) |
| మొదటి లోన్ మంజూరు  తేదీ నుండి 3 సంవత్సరాల వ్యవధి తర్వాత ఫ్లోటింగ్ వడ్డీ రేటు నుండి ఫిక్స్‌డ్ వడ్డీ రేటుకు లేదా అటుదిటుగా మార్పిడి రుసుము. | ఇంటి ఋణాలు: బకాయీ ఉన్న అసలు మొత్తము యొక్క 0.50%+ GST<br>తనఖా లోన్లు: వర్తించదు |
| ఖాతా యొక్క స్టేట్మెంట్ (SOA) ఛార్జీలు | లేదు, ఒకవేళ కస్టమర్ యాప్ నుండి డౌన్లోడ్ చేయబడి ఉంటే.<br>రు.500/- + GST, భౌతిక కాపీని కోరి ఉన్నట్లయితే. |
| IT సర్టిఫికెట్ ఛార్జీలు | లేదు, ఒకవేళ కస్టమర్ యాప్ నుండి డౌన్లోడ్ చేయబడి ఉంటే.<br>రు.500/- + GST, భౌతిక కాపీని కోరి ఉన్నట్లయితే. |
| పాక్షిక ముందస్తు-ముగింపు లేదా పూర్తి ముందస్తు-ముగింపు కోసం సెటిల్మెంట్ స్టేట్మెంట్ | రు.500/- + GST |
| కార్పొరేట్ కస్టమర్లకు ఛార్జీ కల్పన మరియు ఛార్జ్ రద్దు కోసం ROC ఛార్జీలు | అసలు ఖర్చులు / ఖర్చులు |
| 30 రోజులకు మించి లోన్ పంపిణీ అనంతర పత్రాలు సమర్పించకపోవడం | స్థిరాస్తి కొనుగోలు విషయంలోనైతే: ఒరిజినల్ హక్కు పత్రాలను సమర్పించనందుకు గాను మొదటి లోన్ పంపిణీ తేదీ నుండి 30 రోజుల నుండి మొదలై నెలకు రూ. 3,000/- + GST ఛార్జీలు విధించబడతాయి.<br><br>అన్ని ఇతర ఉత్పత్తులకు: మొదటి చెల్లింపు తేదీ నుండి 30 రోజుల నుండి తనఖా (MODTD / RM) అందించనందుకు నెలవారీ ఛార్జీ రూ. 3,000/- + GST విధించబడుతుంది. |
| డాక్యుమెంట్ పునరుద్ధరణ ఛార్జీలు | రు.750/- + GST |
| రీపేమెంట్ సాధనాల యొక్క మార్పిడి | రు..500/- + GST |
| స్థిరాస్థి ఛార్జీలను మార్చడం | రు.7500/- + GST |
| స్థిరాస్తి పత్రాల యొక్క కాపీని తిరిగి పొందుట | రు.500/- + GST |
| చెక్కు / న్యాచ్ NACH / డైరెక్ట్ డెబిట్ / UPI రిటర్న్ ఛార్జీలు | ఒక్కో ఉదంతానికి రు.500/- + GST |
| లోన్ మంజూరు  చేయు సమయంలో DD/ PO జారీ చేయడానికి గాను బ్యాంక్ ఛార్జీలు | ఒక్కో ఉదంతానికి రు.250/- + GST |
| లోన్ ఖాతా ముగింపు సమాచారం ఇచ్చిన తేదీ నుండి 30 రోజులకు మించి ధరావత్తు పత్రాలను తిరిగి సేకరించుకోవడంలో ఆలస్యం. | రు.500/- + GST |
| MODTD రద్దు / తనఖా విడుదలకు సంబంధించిన ఛార్జీలు | రు.1,000/- + GST |
| PEMI / EMI కొరకు PDC యేతర/ మ్యాన్డేట్ యేతర సేకరణ | ఒక్కో సందర్భానకు రు.500/- + GST |
| చెక్కుకు మార్పిడి మ్యాన్డేట్ | రు.500/- + GST |
| చట్టపరమైన ఖర్చులు / SARFAESI ఖర్చులు / తిరిగి స్వాధీనం చేసుకునే ఛార్జీలు | అసలు ఖర్చులు / ఖర్చులు |
| EMI రిటర్న్ కలెక్షన్ (సందర్శించడం) ఛార్జీలు | ఒక్కో సందర్భానకు రు.250/- + GST |
| ముందస్తు-ముగింపు ఛార్జీలు మరియు పాక్షిక చెల్లింపు ఛార్జీలు | ఇంటి ఋణాలు:<br>పూర్తిగా లోన్ ముందస్తు-ముగింపు:<br>వ్యక్తిగత లోన్ లకు వేరియబుల్ వడ్డీ రేటు (ఫ్లోటింగ్ రేటు): లేవు<br><br>వ్యక్తిగతేతర లోన్ లకు వేరియబుల్ వడ్డీ రేటు (ఫ్లోటింగ్ రేటు): బకాయీ ఉన్న అసలు మొత్తము యొక్క 2%+ GST<br><br>అన్ని లోన్ల కోసం నిర్ధారిత వడ్డీ రేటు: బకాయీ ఉన్న అసలు మొత్తము యొక్క 4%+ GST. శూన్యం, స్వంత నిధుల నుండి చెల్లించినట్లయితే.<br><br>ఫ్లోటింగ్ రేట్ లోన్లపై పాక్షిక ముందస్తు-ముగింపు మొత్తము: లేవు.<br><br>ఫిక్స్‌డ్ రేట్ లోన్లపై పాక్షిక ముందస్తు-ముగింపు మొత్తము: పాక్షిక |

| వివరాలు | ఛార్జీలు / రుసుములు |
|---|---|
| | ముందస్తు చెల్లింపు మొత్తములో 4% + GST, శూన్యం, స్వంత నిధుల నుండి చెల్లించినట్లయితే.<br><br>తనఖా లోన్లు:<br>ఒకవేళ పూర్తి ప్రీ-పేమెంట్ అయితే: బకాయీ ఉన్న అసలు మొత్తము యొక్క 4%+ GST.<br><br>ఒకవేళ పాక్షిక ముందస్తు చెల్లింపు మొత్తము అయితే, పాక్షిక ముందస్తు చెల్లింపు మొత్తముపై 4% + GST |

ఒకవేళ పాక్షిక ముందస్తు చెల్లింపు మొత్తాన్ని నెలలో 6వ తేదీ నుండి 25వ తేదీ మధ్య చెల్లించినట్లయితే, కాలవ్యవధి తగ్గింపుకు ప్రభావం తక్షణమే అమలవుతుంది. కస్టమర్ ఎంచుకున్నట్లయితే EMI తగ్గింపు నిర్ధారిత గడువు తేదీన yani తదుపరి నెల 5వ తేదీన అమలవుతుంది.
అలాగే, పాక్షిక ముందస్తు చెల్లింపును నెలలో 26వ తేదీ నుండి తదుపరి నెల 5వ తేదీ మధ్య చెల్లించినట్లయితే, కాలవ్యవధి తగ్గింపుకు ప్రభావం తక్షణమే అమలవుతుంది. అయితే, కస్టమర్ EMI తగ్గింపును ఎంచుకున్నట్లయితే, ఇది తక్షణతరం నెలలో కాక, రెండో నెలలో అంటే చెల్లింపు తేదీ తర్వాతి రెండవ నెల 5వ తేదీ నుంచి అమలవుతుంది.

కొన్ని ఉదాహరణలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| | |
|---|---|
| ఒకవేళ 2025 అక్టోబర్ 4వ తేదీన చెల్లించినట్లయితే | EMI తగ్గింపు 2025 నవంబర్ 5వ తేదీ నుండి అమలవుతుంది |
| ఒకవేళ 2025 అక్టోబర్ 27వ తేదీన చెల్లించినట్లయితే | EMI తగ్గింపు 2025 డిసెంబర్ 5వ తేదీ నుండి అమలవుతుంది |

దాని పర్యవసానంగా, నెలలో 5వ రోజు నుండి పాక్షిక ముందస్తు చెల్లింపు తేదీ వరకు పాక్షిక ముందస్తు చెల్లింపులపై వడ్డీని EMIకి అదనంగా కస్టమరు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది.

స్వంత మూలము: ఈ ప్రయోజనం కోసం "స్వంత మూలము" అంటే బ్యాంక్/HFC/NBFC లేదా ఆర్థిక సంస్థ నుండి అప్పు తీసుకోవడం కాకుండా మరేదైనా ఇతర మూలం అని అర్థం.

స్వంత నిధుల నుండి లోన్ ముందస్తుగా చెల్లించాలని కోరుకుంటే, Nestavia సంతృప్తి చెందడానికి అవసరమైన డాక్యుమెంటరీ ఋజువును పొందుపరచాల్సి ఉంటుంది. మార్కెట్ పరిస్థితుల కారణంగా పైన సూచించబడిన ఛార్జీలు మార్పులకు లోను కావచ్చు.

తాను సముచితమైనదిగా భావించిన విధంగా, సంభావ్యతగా ఎప్పటికప్పుడు ఏవైనా ఛార్జీలు లేదా రుసుములను మార్చడానికి లేదా ఏదైనా కొత్త ఛార్జీలు లేదా రుసుములను ప్రవేశపెట్టడానికి Nestavia హక్కును కలిగి ఉంటుంది. కంపెనీ యొక్క నోటీసు బోర్డు / అధికారిక వెబ్సైట్లో సమాచారాన్ని ప్రదర్శించడానికి, కస్టమర్లకు SMS / లేఖ పంపడానికి, వార్తాపత్రిక ప్రచురణకు లేదా అటువంటి మార్పులను తెలియజేయడానికి తగినదిగా భావించబడే ఏదైనా ఇతర కమ్యూనికేషన్ రూపమును Nestavia ఎంచుకోవచ్చు. అటువంటి మార్పులు గనక కస్టమరుకు ప్రతికూలంగా ఉంటే, అతను/ఆమె 30 రోజుల లోపున తన ఖాతాను మూసివేసుకోవచ్చు లేదా పైన పేర్కొన్న మార్పుల కారణంగా ఎటువంటి అదనపు ఛార్జీలు లేదా వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేకుండా దాన్ని మార్పిడి చేసుకోవచ్చు.
* ఛార్జీలు అన్నీ సమీప రూపాయికి రౌండ్ ఆఫ్ చేయబడతాయి.

**3. వడ్డీ రేటు:**

Nestavia హోమ్ ప్రైమ్ లెండింగ్ రేట్ (నెస్ట్ PLR) అనగా, సంవత్సరానికి శాతం రేటు అని అర్థం, ఇది కాలానుగుణంగా ఎప్పటికప్పుడు మార్కెట్ పరిస్థితుల కారణంగా మార్పుకు లోబడి ఉంటుంది మరియు Nestavia చే సముచితమని భావించబడే రూపంలో మరియు ఆ పద్ధతిలో Nestavia చే తెలియజేయబడుతుంది / ప్రకటించబడుతుంది.

i) మా ధరల వ్యూహం ప్రస్తుతం కస్టమర్ల ప్రొఫైల్, క్రెడిట్ చరిత్ర, స్థానం, స్థిరాస్తి యొక్క స్వభావం మరియు లోన్ మొత్తం వంటి ఇతర పారామితులను పరిగణనలోకి తీసుకుంటూనే మార్కెట్ ఆధారితంగా ఉంటుంది.

ii) ఫ్లోటింగ్ వడ్డీ రేటు అనేది ఈ లోన్ కోసం వర్తించే వడ్డీ రేటు, ఇది నెస్ట్ PLRలో మార్పు కారణంగా తగిన వైవిధ్యానికి లోబడి ఉంటుంది. వడ్డీ రేటులో వైవిధ్య మార్పు తదుపరి EMI తేదీ నుండి అమలు లోనికి వస్తుంది.

iii) నెస్ట్ PLRలో వైవిధ్యం ఉన్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా EMI మొత్తం స్థిరంగా ఉంచబడేలా ఉద్దేశించబడింది; అయినప్పటికీ, కస్టమరు కాలావధి పెరుగుదల / తగ్గింపు లేదా EMI మొత్తాన్ని పెంచడం / తగ్గించడం ఎంచుకోవడానికి Nestavia ఈ దిగువ కనబరచిన ఎంపికలను అందిస్తుంది.

iv) ఫిక్సెడ్ / ఫ్లోటింగ్ వడ్డీ రేటుకు మార్పిడి:

a. లోన్ కాలావధిలో ఇటువంటి మార్పిడి అభ్యర్థనలు గరిష్టంగా మూడు సార్లు అనుమతించబడవచ్చు. వర్తించే విధంగా మార్పిడి రుసుము వసూలు చేయబడుతుంది.

b. వర్తించే వడ్డీ రేటు పెరుగుదల/తగ్గింపుకు అనుగుణంగా లోన్ కాలావధి పెరుగుదల / తగ్గుదల

c. లోన్ కాలావధిని పొడిగించడానికి బదులుగా సమానమైన నెలవారీ వాయిదా (EMI)ని పెంచండి.

d. పైన చెప్పబడిన రెండు ఎంపికలు (b) మరియు (c) కలయిక.

v) లోన్ ని పూర్తిగా లేదా పాక్షికంగా ముందస్తు చెల్లింపు చేయడానికి, అది వర్తించే విధంగా ముందస్తు ముగింపు ఛార్జీలు / పాక్షిక ముందస్తు చెల్లింపు ఛార్జీలకు లోబడి ఉంటుంది.

vi) నెస్ట్ PLRలో సవరణ ఫలితంగా EMIలో పెరుగుదల / తగ్గుదల యొక్క ప్రదర్శనాత్మక ఉదాహరణ ఈ క్రిందన సూచించబడింది.

| | |
|---|---|
| నెస్ట్ PLRలో ప్రతి 0.25% పెరుగుదల కొరకు | వడ్డీ రేటు .......... వద్ద EMI నెలకు లక్షకు రూ.____ పెరుగుతుంది. |
| నెస్ట్ PLRలో ప్రతి 0.25% తగ్గుదల కొరకు | వడ్డీ రేటు .......... వద్ద EMI నెలకు లక్షకు రూ.____/- తగ్గుతుంది. |

vii) నెస్ట్ PLR లో పెరుగుదల / తగ్గుదల ఫలితంగా కస్టమరు ఫిక్స్‌డ్ వడ్డీ రేటును ఎంచుకోవాలని ఆశిస్తున్న చోట, అందుకు కస్టమరు తన ఉద్దేశ్యాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేయాల్సి ఉంటుంది మరియు Nestavia ను సంప్రదించి తదనుగుణంగా లోన్ ని తిరిగి షెడ్యూల్ చేసుకోవాల్సి ఉంటుంది. అటువంటి అభ్యర్థన సమయంలో అమలులో ఉన్న ఫిక్స్‌డ్ వడ్డీ రేటు, రీషెడ్యూల్ సమయంలో Nestavia చే పేర్కొనబడే షరతులు మరియు నిబంధనల ప్రకారం వర్తిస్తుంది. అట్టి రీషెడ్యూల్ ఇతర షరతులు మరియు నిబంధనలను ఏ విధంగానూ సవరించదు.

**4. బీమా క్రెడిట్ కవచం / స్థిరాస్థి బీమా:**

కస్టమర్(లు) తమకు నచ్చిన బీమా కంపెనీని ఎంచుకోవడానికి వీలుగా Nestavia బహుళ బీమా కంపెనీలతో వివిధరకాల ముప్పు (రిస్క్)లపై బీమా పాలసీలను సానుకూలపరుస్తుంది. బీమా కంపెనీ యొక్క పాలసీ ఆధారంగా, కస్టమరు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉండవచ్చు మరియు ప్రతిపాదనను అంగీకరించడం అనేది బీమా కంపెనీ యొక్క స్వంత విచక్షణ మేరకు ఉంటుంది మరియు ఈ విషయంలో Nestavia కు ఎటువంటి పాత్ర ఉండదు.

లోన్ యొక్క మొత్తం కాలావధిని కవర్ చేసే కీలకమైన బీమా పాలసీలు:

a) టర్మ్ కవర్ లైఫ్ ఇన్సూరెన్స్ (అవధి వర్తింపు జీవిత బీమా) ప్రీమియం బీమా కంపెనీ ద్వారా నిర్ధారించబడుతుంది మరియు బీమా చేయబడిన వ్యక్తి యొక్క లోన్ మొత్తం, అవధి, వయస్సు మరియు వైద్య చరిత్ర ఆధారంగా ఉంటుంది. లోన్ యొక్క మొత్తం కాలావధికి గాను ప్రీమియమును ఒకే-సమయపు ప్రీమియముగా చెల్లించాల్సి ఉంటుంది మరియు రిస్క్ మొదలు కావడానికి ముందే కస్టమరు ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయంలో జరిగే ఏదైనా నష్టానికి Nestavia బాధ్యత వహించదు.

b) స్థిరాస్థి బీమా: స్థిరాస్తి బీమా కవరేజ్ని మొదటి లోన్ మంజూరు చేసే సమయంలో ప్రీమియం చెల్లింపుతో మొత్తం లోన్ కాలావధి కోసం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ బీమా కాలావధి గనక లోన్ కాలావధి కంటె తక్కువగా ఉన్నట్లయితే, కస్టమర్(లు)/స్థిరాస్తి యజమాని బీమా కంపెనీచే సూచించబడిన విధంగా పునరుద్ధరణ ప్రీమియం చెల్లించి పాలసీ గడువు ముగిసేలోగా పునరుద్ధరించుకోవాలి. ప్రీమియం మొత్తం అనేది భవనం విలువ, దాని వినియోగం మరియు అగ్ని, వరద మరియు భూకంపం వంటి కవర్ చేయబడిన నష్టాలపై ఆధారపడి ఉంటుంది.

c) బీమా యొక్క నవీకరణ: పునరుద్ధరణ ప్రీమియం గడువు వచ్చినప్పుడల్లా సకాలంలో చెల్లించేలా చూసుకోవడం మరియు Nestavia కు కేటాయించిన బీమా పాలసీని లోన్ కాలావధి అంతటా నిర్వహించుకోవడం అనేది కస్టమరు బాధ్యత అయి ఉంటుంది. కస్టమరు గనక పాలసీని పునరుద్ధరించుకోవడంలో విఫలమైతే, దానిని పునరుద్ధరించడానికి మరియు కస్టమరు నుండి ప్రీమియంను వసూలు చేసుకోవడానికి Nestavia కు హక్కు ఉంటుంది. అయినప్పటికీ, ఇది Nestavia యొక్క విచక్షణకు లోబడి ఉంటుంది మరియు దాని కర్తవ్యబాధ్యత అయి ఉండదు, ఎందుకంటే బీమాను నిర్వహించుకోవడం మరియు పునరుద్ధరించుకునే ప్రాథమిక బాధ్యత కస్టమరు మరియు స్థిరాస్తి యజమానిపై ఉంటుంది.

d) కంపెనీకి బీమా కంపెనీలతో ఒప్పందం ఉన్నప్పటికీ, కస్టమర్ తనకు నచ్చిన బీమా కంపెనీని ఎంచుకునే స్వేచ్ఛ ఉంటుంది.

**5. లోన్ కోసం సెక్యూరిటీ (భద్రత):**

a) తనఖా ఉంచవలసిన ప్రాథమిక సెక్యూరిటీ వివరాలు:
ఆస్తి యొక్క వివరణ సవివరంగా:

b) ఏదైనా ఉంటే, హామీ యొక్క వివరాలు:

c) అదనపు కొలేటరల్ / మధ్యంతర సెక్యూరిటీ ఏదైనా ఉంటే:

**6. లోన్ మంజూరు కొరకు షరతులు:**

లోన్ మంజూరు ఈ అంశాలకు లోబడి ఉంటుంది

a) స్థిరాస్తి పైన యాజమాన్య హక్కులు స్పష్టంగా, చెల్లుబాటు అయ్యేవిగా, భారం లేనివిగా మరియు విక్రయించదగినవిగా ఉండాలి.

b) చట్టబద్ధమైన ఆమోదాలన్నీ అందుబాటులో ఉండటం మరియు స్థిరాస్తి నిర్మాణం ఆమోదించబడిన ప్రణాళికకు అనుగుణంగా ఉంటుంది.

c) స్థిరాస్తికి సంబంధించి కస్టమర్ యొక్క స్వంత దోహద సహకారం (స్వంత దోహద సహకారం అంటే స్థిరాస్తి యొక్క మొత్తం ఖర్చు మరియు లోన్ మొత్తం మధ్య వ్యత్యాసం). కస్టమర్లు తమ స్వంత దోహదసహకారం యొక్క మూలాలను నిరూపణ చేసే డాక్యుమెంటరీ ఋజువును సమర్పించాల్సి ఉంటుంది.

d) నిర్మాణం/ప్రాజెక్టులో పురోగతి ఆధారంగా Nestaviaచే నిర్ణయించబడిన విధంగా వాయిదాలలో కానీ లేదా ఒకేసారి గానీ లోన్పంపిని చేయబడుతుంది.

e) లోన్పంపిని కు ముందు Nestaviaచే సూచించబడే ఏదైనా ఇతర షరతుకు సమ్మతి వహించాల్సి ఉంటుంది.

f) మొదటి పంపిణీ తేదీ నుండి 12 నెలల తర్వాత కూడా లోన్ ఇంకా పాక్షికంగా పంపిణీ దశలోనే కొనసాగితూ ఉన్నట్లయితే, Nestavia ఇప్పటికే లోన్ మంజూరు చేయబడిన స్థాయిలో లోన్ ని స్తంభింపజేస్తుంది మరియు లోన్ మంజూరు చేయబడిన మొత్తానికి కస్టమరు EMI చెల్లింపును మొదలుపెడతారు. అలా చేసిన మీదట, లోన్ మొత్తాన్ని స్తంభింపజేసే సమయంలో ఉన్న లోన్ (పైన పేర్కొనబడిన విధంగా అప్పటి వరకు లోన్ మంజూరు చేయబడిన లోన్ యొక్క విస్తృతి మేరకు), మిగిలిన లోన్ కాలావధి, కస్టమరు వయస్సు మరియు ఆ సమయంలో అమలులో ఉన్న ROI ఆధారంగా EMI తిరిగి రూపకల్పన చేయబడుతుంది, అట్టి స్థితిలో Nestavia తన స్వంత విచక్షణను బట్టి నిర్ణయించే విధంగా మరియు ఈ ఒప్పందంలో పేర్కొనబడినది ఏది ఎలా ఉన్నప్పటికీన్నీ దానికి అనుగుణంగా కాకుండా సవరించిన నిబంధనల ప్రకారం తిరిగి చెల్లింపు చేయబడుతుంది. Nestavia తన స్వంత విచక్షణను బట్టి మరియు కేసు యొక్క యోగ్యతలను బట్టి కాల వ్యవధిని 12 నెలలకు మించి పొడిగించవచ్చు లేదా లోన్ ని తగ్గించకుండా లోన్ మంజూరు చేయబడిన భాగానికి EMI ని ఎంచుకొని మొదలుపెట్టవచ్చు.

## 7. ఇతరములు:

a. గృహ నిర్మాణపు లోన్ విషయంలో, లోన్ మొదటి లోన్ మంజూరు తేదీ నుండి 12 నెలల కాలవ్యవధి లోపున నిర్మాణాన్ని పూర్తి చేయడం తప్పనిసరి అయి ఉంటుంది, అలా చేయడంలో విఫలమైతే, ఆ లోన్ తనఖా లోన్ గా మార్చబడుతుంది మరియు తనఖా లోన్ కి వర్తించే రేటు, కాలవ్యవధి మరియు ఇతర ఛార్జీలు వర్తింపు చేయబడతాయి.

b. నియంత్రణ ప్రభుత్వముచే ప్రకటించబడిన ఏదైనా ప్రత్యేక పథకం క్రింద మంజూరు చేయబడిన లోన్‌లు, ఇమిడియున్న ఏదైనా ప్రయోజనంతో సహా, పథకం క్రింద అర్హతకు సంబంధించి నియంత్రణ సంస్థ / ప్రభుత్వ ఆడిట్‌కు లోబడి ఉంటాయి మరియు ఒకవేళ ఆ తరువాతి తేదీన, లోన్‌లు పథకం యొక్క నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలిన పక్షములో, అప్పటికే కస్టమర్లకు అందజేయబడిన ప్రయోజనాలు/సబ్సిడీని ఉపసంహరించుకుని ప్రభుత్వం / నియంత్రణ సంస్థకు తిరిగి చెల్లింపు చేయవలసి ఉంటుంది.

## 8. లోన్ తిరిగి చెల్లింపు మరియు వడ్డీ:

ఈ లోన్ ప్రతి నెలా EMI రూపంలో తిరిగి చెల్లించదగినదిగా ఉంటుంది మరియు అది ఈ దిగువన వివరించబడింది:

a) లోన్ ఒకేసారి ఏకమొత్తముగా లోన్ మంజూరు చేయబడితే, వాయిదా చెల్లింపు ప్రారంభమయ్యే తేదీ, ఆ నెల 4వ తేదీన గానీ లేదా అంతకు ముందు గానీ లోన్పంపిని (లు) చేయబడి ఉంటే, లోన్పంపిని చేయబడిన ఆ తదుపరి నెల 5వ తేదీన వాయిదా చెల్లింపు జరుగుతుంది.

b) ఒకవేళ లోన్ మంజూరు (లు), వాయిదా చెల్లింపు ప్రారంభమయ్యే తేదీ ఆ నెల 5వ తేదీన గానీ లేదా ఆ తర్వాత గానీ లోన్పంపిని (లు) చేయబడి ఉంటే, లోన్పంపిని చేయబడిన ఆ తదుపరి నెలకు తర్వాతి నెల 5వ తేదీన వాయిదా చెల్లింపు జరుగుతుంది. అదనంగా, లోన్ మంజూరు తేదీ నుండి వాయిదా మొదలయ్యే వరకు ఉన్న విడదీత కాల వ్యవధికి ముందస్తు-EMI వడ్డీ (PMI) చెల్లించదగినదిగా ఉంటుంది.

c) ఒకవేళ లోన్ గనక వాయిదాలలో లోన్ మంజూరు చేయబడితే, లోన్ మంజూరు చేయబడిన తేదీ నుండి EMI మొదలయ్యే వరకు కూడగట్టబడి లోన్ మంజూరు చేయబడిన మొత్తాలపై ప్రతి నెలా వడ్డీ చెల్లించదగినదిగా ఉంటుంది.

d) E-NACH / NACH / డైరెక్ట్ డెబిట్ / UPI వంటి ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా EMI చెల్లించదగినదిగా ఉంటుంది.

e) EMI / ముందస్తు-EMI చెల్లింపులో ఏదైనా జాప్యం జరిగితే సంవత్సరానికి @ 24% అపరాధపు ఛార్జీలు చెల్లించదగినవిగా ఉంటాయి. ఇది EMI / ముందస్తు-EMI గడువు ముగిసి బాకీ పడిన కాలవ్యవధికి లెక్కించబడుతుంది.

**తిరిగిచెల్లింపు షెడ్యూలు**

| వాయిదా నం. | EMI మొత్తము | అసలు | వడ్డీ | నిలిచియున్న అసలు మొత్తము |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |

| .... | | | | |
|---|---|---|---|---|

**9. చెల్లింపుల కేటాయింపు:**

ఈ లోన్ ఒప్పందం ప్రకారం కస్టమరు(లు) లేదా హామీదారు లేదా కస్టమరు తరపున ఎవరైనా మూడవ పక్షం లోన్ ఖాతాకు చెల్లించిన ఏదైనా మొత్తాన్ని బకాయిల కోసం జమ చేసుకోబడుతుంది, సాధారణంగా అవి ఈ క్రింది క్రమంలో ఉంటాయి, అవి:

a) చేసిన ఖర్చులు

b) ఆలస్యమైన చెల్లింపుల కొరకు అదనపు వడ్డీ.

c) ముందస్తు-EMI/EMI బకాయిలు.

d) ముందస్తు-EMI/EMI ప్రస్తుత బకాయిలు.

e) ఇతర యాదృచ్ఛిక ఛార్జీలు అంటే (ఇన్‌స్ట్రుమెంట్ బౌన్స్ ఛార్జీలు, క్షేత్ర సందర్శన ఛార్జీలు, లీగల్ ఛార్జీలు, ప్రీపేమెంట్ ఛార్జీలు మొదలైనవి)

f) బాకీ ఉన్న లోన్ యొక్క పాక్షిక లేదా పూర్తి ముందస్తు చెల్లింపు

ఈ లోన్ క్రింద ఏదైనా చెల్లింపు కోసం లేదా కస్టమరు(లు) పొందిన ఏదైనా ఇతర లోన్ కోసం కేటాయింపు యొక్క క్రమం/నిష్పత్తిని మార్చే హక్కు Nestaviaకు ఉంటుంది. ఈ విషయంలో ఏదైనా మినహాయింపు Nestaviaపై ఒక ఉదంతాన్ని లేదా బంధాన్ని ఏర్పాటు చేయదు.

**10.** వార్షిక బకాయి బ్యాలెన్స్ స్టేట్‌మెంట్: ఆర్థిక సంవత్సరం చివరి నుండి 60 రోజుల లోపున Nestavia వార్షిక బకాయి బ్యాలెన్స్ స్టేట్‌మెంట్‌ను జారీ చేస్తుంది.

**11. బకాయీలను వసూలు చేసుకోవడం:**

PEMI/EMI చెల్లింపులో జాప్యం జరిగిన పక్షములో, బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని సలహా ఇస్తూ కస్టమర్లు వివిధ మార్గాల ద్వారా సంప్రదించబడతారు. డిఫాల్ట్ యొక్క పర్యవసానాల గురించి కస్టమర్లకు అవగాహన నోటీసులు పంపించబడతాయి. నిర్ణీత వ్యవధి లోపున లోన్ ఖాతాను క్రమబద్ధీకరించవలసిందిగా సలహా ఇస్తూ తదుపరి నోటీసు / రిమైండర్ పంపించబడుతుంది. ఒకవేళ నిలిచిపోయిన బకాయిలను తిరిగి చెల్లించకపోతే మరియు ఖాతా సంభావ్య నిరర్ధక ఆస్తి (NPA)గా మారే అవకాశం ఉంటే, లోన్ ఉపసంహరించుకోబడుతుంది మరియు లోన్ ఖాతా క్రింద ఉన్న మొత్తం లోన్ ని తిరిగి పొందడానికి మరియు SARFAESI చట్టం 2002 ప్రకారం లేదా చట్టంలోని నిబంధనల ప్రకారం ధరావత్తుగా ఉంచబడిన ఆస్తులను జప్తు చేయడానికి గాను సముచితమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

(i) చెల్లింపును రాబట్టుకోవడానికి గాను లీజు/అప్పగింత లేదా ఆస్తి అమ్మకం ద్వారా బదిలీ చేసే హక్కుతో సహా ధరావత్తుగా ఉంచబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం.

(ii) లీజు, అప్పగింత లేదా అమ్మకం ద్వారా బదిలీ చేసే హక్కును అమలు చేయడానికి ముందు ధరావత్తుగా ఉంచబడిన ఆస్తిని స్వాధీనపరచుకొని సీల్ చేయడం.

(iii) ఒకవేళ ధరావత్తుగా ఉంచబడిన ఆస్తి అమ్మకం తర్వాత, ధరావత్తుగా ఉంచబడిన ఆస్తి విలువ గనక చట్టపరమైన ఖర్చులు మరియు బకాయిల రికవరీకి అయ్యే యాదృచ్ఛిక ఛార్జీలతో సహా చెల్లించవలసిన మొత్తం బకాయిలను పూడ్చడానికి సరిపోకపోతే మిగిలి యున్న బకాయిలను తిరిగి పొందడానికి చట్టపరమైన చర్యలను ప్రారంభించడం.

(iv) నిలిచిపోయిన బకాయీల వసూలు, క్షేత్ర సందర్శన ఛార్జీలు, చట్టపరమైన ఖర్చులు మరియు అమలు ఖర్చులతో సహా వ్యయానికి సంబంధించిన అన్ని ఖర్చులు లోన్ ఖాతాకు డెబిట్ చేయబడతాయి మరియు వాయిదాల చెల్లింపు వైఫల్యం కారణంగా Nestaviaకు అటువంటి వ్యయాలు మరియు ఖర్చులన్నింటినీ కస్టమరు భరించి మరియు చెల్లించాల్సి ఉంటుంది.

(v) కస్టమర్ యొక్క ఖాతాకు సంబంధించిన క్రెడిట్ సమాచారం నెలవారీగా క్రెడిట్ సమాచార కంపెనీలకు అందించబడుతుంది.

(vi) క్రెడిట్ సమాచార కంపెనీలతో క్రెడిట్ చరిత్రపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్నయినా నివారించడానికి గాను, లోన్ మొత్తంపై బకాయీ పడి ఉన్న మొత్తాన్ని సకాలంలో చెల్లించాలని కస్టమర్లకు సలహా ఇవ్వబడుతోంది.

**12. లోన్ ముగింపు మరియు ధరావత్తు పత్రాలను తిరిగి ఇవ్వడం:**

లోన్ ముగిసిపోయిన మీదట, ఒరిజినల్ పత్రాలు లోన్ పొందిన Nestavia శాఖకు తిరిగి పంపించబడతాయి. కస్టమర్లు అందరూ గానీ లేదా ఇతరులచే అధికారం పొందిన కస్టమర్లు ఎవరైనా గానీ, తమ KYC రికార్డులలో సరైన అధీకరణతో, ధృవీకరించబడిన పత్రాలను సేకరించుకోవచ్చు. లోన్ ముగింపు సమాచారమును అందుకున్న తేదీ నుండి 15 పని దినాలలోపున కార్యాలయ వేళల్లో - ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు, పత్రాలను సేకరించుకోవడానికి గాను అధీకృత వ్యక్తి శాఖను సందర్శించాలి.
ఒకవేళ కస్టమర్ గనక పైన పేర్కొనబడిన పత్రాలను ఏదైనా ఇతర Nestavia సర్వీసింగ్ బ్రాంచ్ నుండి సేకరించుకోవాలనుకుంటే, Nestaviaకు వ్రాతపూర్వక అభ్యర్థనను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థన లేఖ అందిన తేదీ నుండి 15 పని దినాల లోపున సేకరించడానికి గాను పత్రాలు అందుబాటులో ఉంచబడతాయి.
ఒకవేళ కస్టమర్(లు) గనక 30 రోజులలోపు భద్రతా లేదా ధరావత్తు పత్రాలను సేకరించుకోవడంలో విఫలమైతే, ఛార్జీల షెడ్యూల్ (SOC) ప్రకారం వర్తించే ఛార్జీలు

విధించబడతాయి.
ఒరిజినల్ ఆస్తి పత్రాల విడుదల మరియు స్థిరాస్తి రిజిస్ట్రీ నుండి తనఖా విధిని తొలగించడం అనేది లోన్ పూర్తిగా తిరిగి చెల్లింపు లేదా లోన్ పరిష్కరణ జరిగిన 30 రోజుల లోపున పూర్తవుతుంది.

## 13. కస్టమర్ సేవలు:

కస్టమర్ సేవల కోసం ఏదైనా అవసరం ఏర్పడితే, సోమవారం నుండి శుక్రవారం వరకు ఏ పని దినంలోనైనా ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు లోన్ పొందిన Nestavia సేవా శాఖను కస్టమర్లు సందర్శించవచ్చు.
ప్రత్యామ్నాయంగా, వారు టోల్ ఫ్రీ నంబరుపై సంప్రదించవచ్చు: 1800 569 7070. అంతే కాకుండా, వారు తమ ఇమెయిల్ కమ్యూనికేషన్ ని: customerfirst@Nestaviahomefin.com కి పంపించవచ్చు.
సేవ గనక సంతృప్తికరంగా లేని పక్షములో లేదా సంతృప్తిగా లేని పక్షములో లేదా ఫిర్యాదుల పరిష్కార విధానం ప్రకారం నిర్ణీత సమయం లోపున సమస్య పరిష్కారం కాని పక్షములో, సమస్యను ఫిర్యాదుల పరిష్కార అధికారికి customercare@Nestaviahomefin.com ఇమెయిల్ id పై తెలియజేయవచ్చు.

## 14. ఫిర్యాదుల పరిష్కారం:

ఏదైనా విజ్ఞాపన ఉన్న పక్షములో, కస్టమర్లు లోన్ దరఖాస్తు చేసుకున్న/ పొందిన స్థానం లోని బ్రాంచ్ మేనేజర్‌ను ఆశ్రయించవచ్చు. ఒకవేళ, అప్పటికీ విజ్ఞాపన ఇంకనూ పరిష్కరించబడకపోయినట్లయితే, వారు customerfirst@nestaviahomefin.com కు ఇమెయిల్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800 569 7070 కు కాల్ చేయడం ద్వారా తమ విజ్ఞాపనలను పోస్ట్ చేయవచ్చు. విజ్ఞాపనలు 30 పనిదినముల లోపున పరిష్కరించబడతాయి. ఫిర్యాదుదారు గనక ప్రతిస్పందనతో అసంతృప్తి చెందిన పక్షములో లేదా ఎటువంటి ప్రతిస్పందన ఇవ్వబడని పక్షములో, అతను/ఆమె ఈ క్రింది చిరునామాకు వ్రాయవచ్చు/మెయిల్ చేయవచ్చు:

National Housing Bank,
Department of Grievance Redressal,
4th Floor Core 5A, India Habitat Centre, Lodhi Road,
New Delhi 110 003

ఆన్‌లైన్ ఫిర్యాదులు చేయడానికి గాను, దయచేసి NHB యొక్క వెబ్ పేజీని ఉపయోగించండి: https://grids.nhbonline.org.in

తదుపరి ఏదైనా మార్పు ఉన్న పక్షములో, అంతిమ లోన్ ఒప్పందం ఈ లేఖలో పేర్కొనబడిన షరతులు మరియు నిబంధనలను అధిగమిస్తుందని దయచేసి తెలియజేయండి.

భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం GST రేటు మార్పుకు లోబడి ఉండవచ్చునని దయచేసి గమనించండి. చెల్లింపు జరిగే తేదీనాడు ప్రభుత్వం విధించే ఏవైనా అదనపు సుంకాలతో పాటుగా వర్తించే GST రేటు వసూలు చేయబడుతుంది.

ఏవైనా తదుపరి స్పష్టీకరణల కోసం, మీరు లోన్ దరఖాస్తు చేసుకున్న/ పొందిన స్థానం లోని బ్రాంచ్ మేనేజర్‌ను ఆశ్రయించవచ్చు. ఏదైనా స్పష్టత కోసం సోమవారం నుండి శుక్రవారం వరకు అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కస్టమర్లు మా శాఖను కూడా సందర్శించవచ్చు.

పైన చెప్పబడిన షరతులు మరియు నిబంధనలను కస్టమరు(లు) చదువుకున్నారు/కంపెనీ సిబ్బంది కస్టమరు(ల)కు చదివి వినిపించడమైనది మరియు కస్టమర్(లు) వాటిని అర్థం చేసుకున్నారు.

మీకు సేవ చేసే అవకాశం మాకు ఇచ్చినందుకు మేము మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ అంగీకారానికి చిహ్నంగా దయయుంచి ఈ లేఖ యొక్క రెండవ ప్రతిని మాకు తిరిగి అందజేయండి.

ధన్యవాదాలతో,

వీరిచే జారీ చేయబడినది:
**Nestavia Home Finance Private Limited**

**** ఇది కంప్యూటర్ ద్వారా ఉత్పన్నమైన లేఖ, మరియు దీనికి భౌతిక సంతకం అవసరము లేదు.

ఈ అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు (MITC) లోని విషయాలు నేను/మేము అర్థం చేసుకునే భాషలో నాకు/మాకు చదివి వినిపించబడ్డాయని నేను/మేము ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను/ము. వర్తించే అన్ని ఛార్జీలు, వడ్డీ రేట్లు, రుసుములు మరియు తిరిగి చెల్లింపు కర్తవ్య బాధ్యతలతో సహా ఈ పత్రంలో పేర్కొనబడిన నిబంధనలు మరియు షరతులను నేను/మేము అర్థం చేసుకున్నాను/ము.
ఈ అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు (MITC) యొక్క కాపీని నాకు/మాకు అందించబడిందని నేను/మేము తదుపరిగా నిర్ధారిస్తున్నాను/ము.

| ఋణగ్రహీత పేరు | ఋణగ్రహీత సంతకం |
|---|---|
| | |

| సహ-ఋణగ్రహీత పేరు | సహ-ఋణగ్రహీత సంతకం |
|---|---|
| | |

| సహ-ఋణగ్రహీత పేరు | సహ-ఋణగ్రహీత సంతకం |
|---|---|
| | |